ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేదీ: 24.08.2024 సమయం: 12.30 గంటలు

ముఖ్యాంశాలు

1. భారత్ – యుక్రెయిన్ స్నేహాన్ని మరింత బలోపేతం చేసేందుకు తాను చేపట్టిన చారిత్రక యుక్రెయిన్ పర్యటన సందర్భంగా ఆ దేశ అధ్యక్షుడు జెలెన్స్కీతో పలు ప్రయోజనకర అంశాలను చర్చించినట్లు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ వెల్లడించారు.
2. అత్యాధునిక సాంకేతికత, పారిశ్రామిక భాగస్వామ్యాల ద్వారా రక్షణ రంగంలో సామర్థ్యం పెంపు నిమిత్తం అమెరికాతో కలిసి పని చేసేందుకు భారతదేశం ఎదురుచూస్తోందని అమెరికాలో పర్యటిస్తున్న రక్షణ మంత్రి రాజ్ నాథ్ సింగ్ పేర్కొన్నారు.
3. గాజాలో ఇటీవల ఒక చిన్నారికి పోలియో సోకినట్లు నిర్ధారణ కావడం పట్ల ఆందోళన వ్యక్తం చేసింది. ప్రపంచ ఆరోగ్య సంస్థ అంతర్జాతీయ సమాజం సత్వరమే మానవతా సహాయంతో స్పందించాలని విజ్ఞప్తి చేసింది.
4. జోర్డాన్ దేశం అమ్మాన్ లో జరుగుతున్న ప్రపంచ అండర్ 17 రెజ్లింగ్ ఛాంపియన్షిప్ పోటీల్లో భారత్ తొలిసారిగా టీం టైటిల్ ను గెలుచుకుంది.

## REV. PM - UKRAINE VISIT

ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చేపట్టిన చారిత్రక యుక్రెయిన్ పర్యటన ముగిసింది. భారత్ – యుక్రెయిన్ స్నేహాన్ని మరింత బలోపేతం చేసేందుకు తాను ఈ యాత్ర చేపట్టినట్లు ఒక సోషల్ మీడియా పోస్ట్ లో వెల్లడించి న మోదీ, యుక్రెయిన్ అధ్యక్షుడితో ప్రయోజనకరమైన చర్చలు జరిపినట్లు తెలియజేశారు. చక్కని ఆతిథ్యం ఇచ్చిన యుక్రెయిన్ ప్రభుత్వానికి ప్రజలకు మోదీ కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా ప్రధానమంత్రి యుక్రెయిన్ అధ్యక్షుడు వోలోదిమిర్

జెలెన్స్కీ ని భారతదేశానికి ఆహ్వానించారు. తమ దేశం , రష్యా మధ్య యుద్ధాన్ని ముగించడానికి జరుగుతున్న ప్రపంచ దౌత్య ప్రయత్నాలలో భాగంగా తాను భారతదేశం సందర్శించబోవడం కీలకమైన ప్రభావాన్ని చూపుతుందని జెలెన్స్కీ అన్నారు. యుక్రెయిన్, రష్యాల మధ్య జరుగుతున్న యుద్ధాన్ని పరిసమాప్తం చేసే మార్గాలను వెతకడానికి ఇరు దేశాలు సత్వరం కలిసి చర్చించాలని, 2022 ఫిబ్రవరిలో ఇరు దేశాల మధ్య ఘర్షణ ప్రారంభమైనప్పటి నుండి భారతదేశం శాంతి పక్షాన ఉందని ఈ సందర్భంగా జెలెన్స్కీతో నరేంద్రమోదీ చెప్పారు. రెండవ యుక్రెయిన్ శాంతి శిఖరాగ్ర సమావేశానికి ఆతిథ్యం ఇవ్వడానికి కొన్ని ప్రపంచ దేశాలతో పాటు భారతదేశం పేరును సైతం జెలెన్స్కీ ప్రతిపాదించారు . యుక్రెయిన్ వివాదానికి శాంతియుత పరిష్కారాన్ని కనుగోనేందుకు అన్ని వాటాదారులతో సన్నిహితంగా మెలుగుతామని భారత్ పేర్కొంది. కాగా, రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్‌తో శిఖరాగ్ర చర్చలు జరిపిన ఆరు వారాల అనంతరం నరేంద్ర మోదీ యుక్రెయిన్‌లో దాదాపు తొమ్మిది గంటల పాటు పర్యటన జరిపారు. యుక్రెయిన్ జాతీయ సార్వభౌమాధికారం, ప్రాదేశిక సమగ్రతకు భారతదేశం మద్దతు ఇస్తుందని మోదీ చెప్పగా, ప్రపంచంలోని ప్రతి ఒక్కరూ ఐక్యరాజ్య సమితి చార్టర్‌ను సమానంగా గౌరవించాలని వోలోదిమిర్ జెలెన్స్కీ అన్నారు.
NSD

**RAJNATH - US DEFENCE**

రక్షణ రంగంలో అత్యాధునిక సాంకేతికత, పారిశ్రామిక భాగస్వామ్యాల ద్వారా సామర్థ్యం పెంపు నిమిత్తం అమెరికాతో కలిసి పని చేసేందుకు భారతదేశం ఎదురుచూస్తోందని అమెరికాలో పర్యటిస్తున్న రక్షణ మంత్రి రాజ్ నాథ్ సింగ్ పేర్కొన్నారు. నిన్న వాషింగ్టన్ డిసి లో అమెరికా రక్షణ పరిశ్రమ నాయకులతో జరిగిన రౌండ్ టేబుల్ సమావేశంలో మంత్రి పాల్గొన్నారు. నాణ్యమైన మానవ వనరులు, విదేశీ పెట్టుబడులు, వ్యాపారవేత్తలకు అనుకూలమైన వాతావరణం సహా అతిపెద్ద మార్కెట్ తో భారతదేశం రక్షణ రంగంలో అమెరికా పెట్టుబడులు సాంకేతిక సహకారాలకు స్వాగతం పలుకుతోందని రాజ్ నాథ్ చెప్పారు. ఈ రౌండ్ టేబుల్ సమావేశంలో అమెరికా రక్షణ రంగ సాంకేతిక రంగ కంపెనీల ప్రతినిధులు పెద్ద సంఖ్యలో

పాల్గొన్నారు. అమెరికా జాతీయ భద్రతా సలహాదారు జేక్ సలీవన్ తో సైతం మన మంత్రి వాషింగ్టన్ డిసి లో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మారుతున్న ప్రపంచ రాజకీయ పరిస్థితులను, ముఖ్యమైన భద్రతా అంశాలను చర్చించారు. ఇరు దేశాల భాగస్వామ్యాన్ని మరిన్ని రంగాలకు విస్తరించే అవకాశాలన్ సైతం కూడా ఇరువురు నేతలు చర్చించారు.

**NSD**

**RAJNATH - US VISIT**

అంతకుముందు వాషింగ్టన్ డీసీలోని పెంటగాన్‌లో అమెరికా రక్షణ మంత్రి లాయిడ్ ఆస్టిన్‌తో రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ నిన్న రాత్రి సమావేశం నిర్వహించారు. ద్వైపాక్షిక రక్షణ సహకారం, పారిశ్రామిక సహకారం , ప్రాంతీయ భద్రత , ఇతర అంతర్జాతీయ సమస్యలపై ఇరువురు నేతలు విస్తృత చర్చలు జరిపారు. వాషింగ్టన్ DCలో గురువారం సంతకం చేసిన SOSA ఒప్పందం రెండు దేశాల రక్షణ పారిశ్రామిక వ్యవస్థలు కలిసి పనిచేయడానికి ప్రోత్సాహం కల్పించడం సహా సప్లై చైయిన్ సుస్థిరతను పెంచుతుంది. కాగా, ఇరు దేశాల మధ్య లైజన్ ఆఫీసర్ల విస్తరణకు సంబంధించి న ఒప్పందంపై సంతకాలు జరిగాయని రక్షణ మంత్రిత్వ శాఖ విడుదల చేసిన ఒక ప్రకటనలో తెలిపింది.

NSD

**AMIT SHAH – CHHATTISGARH**

ఛత్తీస్‌గఢ్‌లో మూడు రోజుల పర్యటన నిమిత్తం కేంద్ర హోంమంత్రి అమిత్ షా రాయ్‌పూర్ చేరుకున్నారు. మావోయిస్టుల వ్యతిరేక కార్యకలాపాలపై ఈరోజు ఆయన అధ్యక్షతన పలు సమావేశాలు జరు పుతారు. ఈ ఉదయం రాయ్‌పూర్ జిల్లాలోని చంపారన్ పట్టణంలోని మహాప్రభు వల్లభాచార్య ఆశ్రమాన్ని అమిత్ షా సందర్శించి, అటుపై అంతర్రాష్ట్ర సమన్వయంపై చత్తీస్‌గఢ్, దాని పొరుగు రాష్ట్రాల ప్రభుత్వ ప్రధాన కార్యదర్శులు, డిజిపి ల సమావేశానికి ఆయన అధ్యక్షత వహిస్తారు. ఆ తర్వాత రాష్ట్రంలోని వామపక్ష తీవ్రవాద ప్రభావిత ప్రాంతాల్లో భద్రత, అభివృద్ధిపై స మీక్ష నిర్వహిస్తారు. గత ఏడాది జరిగిన అసెంబ్లీ ఎన్ని కల్లో బీజేపీ

అధికారంలోకి వచ్చిన తర్వాత ఛత్తీస్‌గఢ్‌లో యాంటీ నక్సల్స్ కార్యకలాపాలు ముమ్మరం అయ్యాయి. రాయ్‌పూర్‌లో నార్కోటిక్స్ కంట్రోల్ బ్యూరో కార్యాలయాన్ని రేపు ఉదయం అమిత్ షా ప్రారంభిస్తారు . అనంతరం ఛత్తీస్‌గఢ్‌లో సహకార రంగం విస్తరణపై ఆయన అధ్యక్షతన సమావేశం జరగనుంది.

NSD

**GAZA-POLIO**

పాతిక సంవత్సరాల పాటు పోలియో రహితంగా ఉన్న గాజాలో ఇటీవల ఒక చిన్నారికి పోలియో సోకడం పట్ల ప్రపంచ ఆరోగ్య సంస్థ WHO ఆందోళన వ్యక్తం చేసింది. అంతర్జాతీయ సమాజం సత్వరమే స్పందించి మానవతా సహాయాన్ని ముమ్మరం చేయాలన్న ఐక్యరాజ్య సమితి సహాయత విభాగం UNRWA, కేవలం గాజాకు పోలీయో వ్యాక్సిన్ల సరఫరా మాత్రమే సరిపోదని, పెద్ద ఎత్తున సహాయక చర్యలు అందకుంటే అంటువ్యాధి అయిన పోలియో వేగంగా వ్యాప్తి చెంది ఐదేళ్లలోపు బాలలకు ముప్పుగా పరిణమించవచ్చని హెచ్చరించింది. ఈనెల 16న గాజాలో పది నెలల పసికందుకు పోలియో నిర్ధారణ అయినట్లు పాలస్తీనా ఆరోగ్య మంత్రి తెలియజేసిన మరునాడు ఐక్యరాజ్య సమితి ప్రధాన కార్యదర్శి ఆంటోనియో గుటెరస్, ఐరాస రెండు దశల్లో గాజాలోని ఆరు లక్షల 40 వేలకు పైగా పదేళ్ల లోపు బాలలకు పోలియో వ్యాక్సిన్లను అందజేస్తుందని ప్రకటించారు. కాగా, ఐక్యరాజ్య సమితి అభ్యర్థన మేరకు టీకాకరణ నిమిత్తం తాత్కాలిక కాల్పుల విరమణకు హమాస్ అంగీకారం తెలిపింది.

**NSD**

**KHADSE - NEPAL ROAD ACCIDENT**

నేపాల్ బస్సు ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయిన మహారాష్ట్ర కు చెందిన 27 మంది మృతదేహాలను ఈరోజు మన దేశం తీసుకురానున్నారు . గాయపడ్డ 16 మంది ఖాఠ్మాండ్ టియు ఆసుపత్రిలో చికిత్స అందిస్తున్నారు. కాగా, నేపాల్ చేరుకున్న మహారాష్ట్ర యువజన, వ్యవహారాలు, క్రీడల శాఖ మంత్రి రక్షా ఖాడ్సే సహాయక చర్యలను పర్యవేక్షిస్తున్నారు. నేపాల్

లో భారత దౌత్య అధికారి, విదేశీ వ్యవహారాల సంయుక్త కార్యదర్శి నవీన్ శ్రీ వాత్సవ తో కలిసి సహాయక చర్యలను మంత్రి చర్చించారు. మహరాష్ట్ర ప్రభుత్వం అభ్యర్ధన మేరకు దుర్ఘటనలో చనిపోయిన యాత్రీకులను ప్రత్యేక ఇండియన్ ఎయిర్ ఫోర్స్ విమానం ద్వారా భారత్ కు తిరిగి తీసుకువస్తున్నారు. 27 మంది యాత్రికులు బస్సు దుర్ఘటనలో చనిపోవడం పట్ల మహరాష్ట్ర ముఖ్యమంత్రి ఏక్ నాథ్ షిండే సంతాపం వ్యక్తం చేస్తూ మృతుల కుటుంబ సభ్యులకు సంతాపం తెలిపారు. నేపాల్ తనాహున్ జిల్లాలో జరిగిన రోడ్డు ప్రమాదంలో అనేక మంది చనిపోవడం పట్ల ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సంతాపం వ్యక్తం చేశారు. స్థానిక భారత రాయబార కార్యాలయం బాధితులకు అన్ని విధాలా సహాయాన్ని అందజేస్తోందని సామాజిక మాధ్యమం పోస్ట్‌లో నరేంద్రమోదీ తెలిపారు. మృతుల కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేస్తూ, గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని ప్రధానమంత్రి ఆకాంక్షించారు.

**NSD**

**FSSAI-FBO**

పాలకు సంబంధించిన అన్ని ఉత్పత్తులపై ఏ1, ఏ2 నాణ్యతా ప్రమాణాల చిహ్నాలను తొలగించాలని ఆహార భద్రత, ప్రమాణాలు ప్రాధికార సంస్థ FSSAI ఫుడ్ బిజినెస్ ఆపరేటర్లు FBO లను, ఈ-కామర్స్ వ్యాపారస్థులను ఆదేశించింది. పలు FBO లు నెయ్యి, వెన్న, పెరుగు, పాలు, తదితర ఉత్పత్తులపై FSSAI లైసెన్స్ నంబర్ తో కూడిన ఏ1, ఏ2 చిహ్నాలను ముద్రించడం గుర్తించిన FSSAI ఈ ఆదేశాలను జారీ చేసింది.

**NSD**

**ASSAM DHING INCIDENT**

అస్సాం రాష్ట్రం దింగ్ ప్రాంతంలో మైనర్ బాలిక అత్యాచార కేసులో ప్రధాన నిందితుడు ఈ ఉదయం మరణించారు. దర్యాప్తులో భాగంగా పోలీసులు నిందితుడ్ని ఈ తెల్లవారు జామున నేరం జరిగిన ప్రదేశానికి తీసుకువెళ్లినప్పుడు నేరస్థుడు తఫజుల్ ఇస్లాం పారిపోయే ప్రయత్నంలో భాగంగా ఒక చెరువులోకి దూకి చనిపోయాడు. అనంతరం SDRF బృందం సహాయంతో పోలీసులు శవాన్ని స్వాధీనం చేసుకున్నారు.

**NSD**

**PM-MANN KI BAAT**

ప్రధానమంత్రి నరేంద్రమోదీ త మ మనస్సులోని ఆలోచనలను దేశ , విదేశాల్లోని ప్రజలతో పంచుకునే మన్ కీ బాత్ కార్యక్రమం రేపు ఉదయం 11 గంటలకు ఆకాశవాణిలో ప్రసారమవుతుంది. ఇది మన్ కీ బాత్ 113వ సంచిక. నరేంద్రమోదీ మూడోసారి ప్రధానమంత్రి పదవిని అదిష్టించిన తర్వాత మూడోసారి వరుసగా ఈ కార్యక్రమం ద్వారా ప్రసంగించనున్నారు. ఆకాశవాణి, దూరదర్శన్ అన్ని కేంద్రాల ద్వారా మన్ కీ బాత్ ప్రసారమవుతుంది. ప్రధానమంత్రి హిందీ ప్రసంగం ముగిసిన వెంటనే, తిరిగి అదే రోజు రాత్రి 8 గంటలకు తెలుగు అనువాదం వినవచ్చు.

NSD

**REV. UNDER-17 WORLD WRESTLING CHAMPIONSHIP**

జోర్డాన్ దేశం అమ్మా న్ లో జరుగుతున్న ప్రపంచ అండర్ 17 రెజ్లింగ్ ఛాంపియన్షిప్ పోటీల్లో భారత్ తొలిసారిగా టీం టైటిల్ ను గెలుచుకుంది. ఆది నుంచి దూకుడుగా ఆడిన భారత మహిళల బృందం 185 పాయింట్లతో ఈ ఘనత సాధించింది. 146 పాయింట్లతో జపాన్ రెండవ స్థానంలో, 79 పాయింట్లు కజకిస్తాన్ మూడో స్థానంలో నిలిచారు. 5 బంగారు పతకాలు, ఒక వెండి, 2 రజత పతకాలతో మన దేశ మహిళా బృందం మొత్తం 8 పతకాలను సాధించింది. కాగా, పురుషుల విభాగంలో మన క్రీడాకారులు పెద్దగా ప్రభావాన్ని చూపలేకపోయారు. గ్రీకోరోమన్ విభాగంలో దక్కిన రెండు కాంస్య పతకాలు సహా మన దేశం 10 పతకాలు సాధించినట్లైంది.

**NSD**

**DHAWAN RETIREMENT**

అంతర్జాతీయ క్రికెట్ అన్ని ఫార్మాట్ల నుంచి రిటైర్మెంట్ ప్రకటిస్తూ ఈ ఉదయం తన సోషల్ మీడియా హ్యాండిల్ ద్వారా క్రికెటర్ శిఖర్ ధావన్ ఒక వీడియోను పోస్ట్ చేశారు. 2010లో

మొదలు పెట్టి దేశం తరుపున 34 టెస్ట్ మ్యాచుల్లోను, 167 వన్డే లోను, 68 టి-20 మ్యాచుల్లోను పాల్గొన్న ధావన్, 2022లో తన చివరి అంతర్జాతీయ మ్యాచ్ ఆడారు. దశాబ్దంపై కొనసాగిన ప్రస్థానంలో లెక్కలేనన్ని అందమైన జ్ఞాపకాలు పోగుచేసుకున్నానని, తనకు మద్దతునిచ్చిన అభిమానులకు ఈ సందర్భంగా ధావన్ ధన్యవాదాలు తెలియజేశారు.

**NSD**

**SHUKLA MP-I 24.08.2024**

**PM - UKRAINE VISIT CONCLUDES**

Prime Minister Narendra Modi successfully concluded his historic visit to Ukraine. In a social media post, Mr Modi said that he came to this great nation with the aim of deepening India-Ukraine friendship. Mr Modi added that he had productive talks with Ukrainian President Volodymyr Zelenskyy. The Prime Minister said that India firmly believes that peace must always prevail. The Prime Minister thanked the Government and the people of Ukraine for their hospitality.

**CB/ANAND/**0656

**REV. PM - UKRAINE VISIT**

Ukrainian President Volodymyr Zelenskyy has said that he looks forward to visiting India as it can be a key **influence** in the global diplomatic efforts to end the war between his country and Russia. Mr Zeleskyy's comments came after Prime Minister Narendra Modi, on his first trip to Ukraine, invited him to visit India during their bilateral talks in Kyiv yesterday. The Ukrainian president was addressing the Indian media persons after the bilateral meeting with Mr Modi. During the bilateral talks, Mr Modi told Mr Zelenskyy that both Ukraine and Russia should sit together without wasting time to find ways to end the ongoing war and that India had been on the side of peace since the beginning of the conflict in February 2022.

Ukrainian President proposed India among a handful of Global South countries for hosting the second Ukraine peace summit and conveyed his idea to Mr Modi. The inaugural peace summit was held at a resort near Lucerne in Switzerland in June that was attended by more than 90 countries and global institutions with a sole focus on bringing peace to Ukraine. New Delhi asserted that it will remain engaged with all stakeholders to facilitate a peaceful resolution to the Ukraine conflict. Mr Modi's nearly nine-hour visit to Ukraine came six weeks after he held

summit talks with Russian President Vladimir Putin. Prime Minister Modi also asserted India's strong commitment towards respecting the sovereignty and territorial integrity of states. Mr Zelenskyy said India supports Ukraine's national sovereignty and territorial integrity and it is critical because everyone in the world must equally respect the UN Charter.

**Various Sources/0556**

**SANJIO DP-I 24.08.2024**

**RAJNATH - US DEFENCE**

Defence Minister Rajnath Singh has said that India is looking forward to closely working with the US across the domains of defence for capability building and for an abiding technology and industrial partnership. Mr Singh said this while interacting with the senior leaders of the US defence industry at a round-table organised by US India Strategic Partnership Forum in Washington DC yesterday. Mr. Singh also emphasised that India welcomes US investment and technology collaboration, and is ready with a skilled human resource base, robust pro-FDI and pro-business ecosystem, and large domestic market. The round-table was attended by a large number of US defence and technology companies. The Defence Minister also met the US National Security Advisor Jake Sullivan in Washington DC. They deliberated on the evolving geopolitical situation and certain key regional security issues. They also discussed the ongoing defence industrial collaboration projects between India and US, and potential areas where the industries of the two countries could work together.

**<><>ABHISHEK/DIPENDRA/1138**

**SHUKLA MP-I 24.08.2024**

**RAJNATH - US VISIT**

Defence Minister Rajnath Singh held a bilateral meeting with the US Secretary of Defense Lloyd Austin in Pentagon, Washington DC last night. They held wide-ranging discussions on bilateral defence cooperation, industrial collaboration, regional security and other international issues. During the meeting, Mr Singh highlighted the various co-development and co-production opportunities in India in the areas identified in the India-US Defence Industrial Cooperation Roadmap, which was adopted last year. Both the Ministers expressed happiness on the conclusion of the Security of Supplies Arrangement (SOSA) between India and US. The SOSA signed on Thursday in Washington DC encourages the defence industrial ecosystems of both countries to work together, and enhances the supply chain

resilience.

In a statement, Defence Ministry said, the two sides also welcomed the signing of the Memorandum of Agreement between India and US regarding the Deployment of Liaison Officers. India shall be accordingly deploying the first Liaison Officer to the Headquarters Special Operations Command in Florida, US. Both the Ministers appreciated the progress made in operationalising the Indo-Pacific Maritime Domain Awareness, a Quad initiative and lauded the ongoing efforts by India to enhance the Maritime Domain Awareness for the partners in the Indian Ocean Region. They also welcomed the ongoing Indian participation in the Combined Maritime Forces (CMF) and noted that India will deploy Indian Navy personnel in CMF's Combined Task Force 150 headquarters in 2025. Defence Minister Rajnath Singh and US Secretary of Defense Lloyd Austin commended the efforts of the India-US Defence Acceleration Ecosystem (INDUS-X) for establishing the Defence Innovation bridge between the two countries. They appreciated INDUS-X establishing robust networks across start-ups, industry, academia, and governments, accelerating the adoption of cutting-edge technologies and enhancing war-fighting capabilities of both sides. CB/**ANAND/0348**

**SHUKLA MP-I 24.08.2024**

**AMIT SHAH - CHHATTISGARH**

Union Home Minister Amit Shah arrived in Raipur last night on a three-day visit to Chhattisgarh. He will chair a series of meetings on anti-Naxal operations today. Mr Shah is scheduled to visit the ashram of Mahaprabhu Vallabhacharya in Champaran town of Raipur district this morning. Later, he will chair a meeting of Chief Secretaries and Directors General of Police (DGPs) of Chhattisgarh and neighbouring states on interstate coordination. He will then chair a meeting on security and development in Left Wing Extremism (LWE)-affected areas of the state. Anti-Naxal operations have intensified in Chhattisgarh since the BJP came to power in last year’s assembly elections. As many as 142 Naxalites have been killed by security forces in the state so far this year. Tomorrow, Mr Shah will inaugurate an office of the Narcotics Control Bureau in Raipur at 10:30 am and chair a review meeting. He will then chair a meeting on the expansion of the cooperative sector in Chhattisgarh.

**Various Sources/0446**

**SANJIO DP-I 24.08.2024**

**REV KHADSE - NEPAL ROAD ACCIDENT**

Minister of State for Youth Affairs and Sports Raksha Khadse has reached Kathmandu, Nepal to oversee the return of the victims and survivors in a road mishap in Tanahun district of Nepal. According to the Embassy of India Kathmandu, 27 Indians have lost their lives in the accident. In a social media post, Ms Khadse said, she discussed the rescue operation and further course of action at Tribhuvan International Airport, Kathmandu with Indian Ambassador Naveen Srivastava and Joint Secretary of Ministry for Foreign Affairs of Nepal, Brighu Dhungana. The Youth Affairs and Sports **Minister** also visited Tribhuvan University Teaching Hospital to see admitted people, injured in the **accident**. 16 passengers were airlifted to Kathmandu for further treatment at TU Teaching Hospital.

Embassy of India in Kathmandu continues to be in constant touch with local authorities and the hospital staff for treatment of the injured and earliest repatriation of the mortal remains of the deceased to India. The Embassy has issued 24x7 Emergency relief numbers which are +977-9851107021, +977-9851316807 and +977-9749833292.

On the request of the Maharashtra Government, An Indian Air Force plane will bring the bodies of the Maharashtra pilgrims killed in the accident. Prime Minister Narendra Modi has expressed grief over the loss of lives in the mishap. In a social media post, Mr Modi said that the Indian Embassy is providing all possible assistance to those affected. He expressed his condolences to the bereaved families and wished the injured early recovery.

**<><>DIPENDRA/ Sweta Singh/Kathmandu/PKM/MAYUR/ 1058**

**SHUKLA MP-I 24.08.2024**

**FSSAI-FBO**

The Food Safety and Standards Authority of India (FSSAI) has asked Food Business Operators (FBOs) and e-commerce FBOs to remove all claims regarding A1 and A2 types of milk and milk products from all packaging. FSSAI's instructions came after it found that several FBOs were selling milk and milk products such as ghee, butter, and curd under the A1 and A2 classification using FSSAI license numbers. The food regulator added that the A1 and A2 differentiation of milk is essentially linked to a difference in the structure of protein, and therefore, any A2 claims on milk

fat products are misleading and not in conformance with the provisions of the FSS Act 2006 and its regulations. FSSAI further said that the standards for milk, as specified in the Food Safety and Standards (Food Product Standards and Food Additives) Regulations, 2011, do not mention or recognize any differentiation of milk based on A1 and A2 types. The FSSAI asked e-commerce FBOs to remove all claims related to A1 and A2 proteins from their websites immediately.

**CB/ANAND/0412**

**SANJIO :: LAXMI DP-I 24.08.2024**

**ASSAM DHING INCIDENT**

In Assam, the main accused in the rape of a minor girl at Dhing died early this morning. The incident occurred during a re-creation of the crime scene at the wee hours today. The accused, Tafazul Islam, who had been arrested by police managed to flee and jumped into the pond that **led** to his death. Police later recovered his body with the help of SDRF team. Our Correspondent reports that three persons were allegedly involved in the heinous crime at Dhing in Nagaon district that resulted in massive protest across the state. Police are trying to nab the remaining culprits.

Chief Minister Himanta Biswa Sarma asserted that persons, involved in the crime, will not be spared. State DGP G P Singh and minister Pijush Hazarika visited Dhing and ensured justice to the victim family.

**<>MANAS/GUWAHATI/MAIL/1015 hrs.**

**SANJIO DP-II 24.08.2024**

**GAZA-POLIO**

The United Nations Relief and Works Agency for Palestine Refugees in the Near East (UNRWA) has warned that delayed humanitarian pause in Gaza could face polio outbreak among children.

Commissioner-General of UNRWA, Philippe Lazzarini emphasised on social media platform yesterday that bringing vaccines into Gaza and maintaining the cold chain is insufficient. On 16th of this month, the Palestinian health ministry reported that a 10-month-old child in Gaza, tested positive for a vaccine-derived poliovirus strain. Next day, UN Secretary-General Antonio Guterres announced that the UN plans to launch a two-phase vaccination campaign at the end of the month to immunize more than six lakh 40 thousand children in Gaza under the age of 10. Meanwhile Hamas has agreed to the UN's call for a truce to enable the vaccination efforts.

The World Health Organization (WHO) noted that Gaza had been

polio-free for 25 years before the conflict began in October last year. Polio is a highly infectious viral disease that primarily affects children under five. According to the WHO, it spreads person-to-person, mainly through the fecal-oral route or, less commonly, through contaminated water or food.
**<><><>PKM/MAYUR/IANS/1125**

**SHUKLA MP-II 24.08.2024**
**DHAWAN RETIREMENT**

Cricketer Shikhar Dhawan has announced retirement from all three formats of international cricket through a video shared on his social media handle. In a social media post, Dhawan said he will carry countless memories with him and thanked the fans for their love and support. Dhawan last played for India in the ODI series against Bangladesh in December 2022. Dhawan has represented India in 34 Tests, 167 ODIs, and 68 T20Is from 2010 to 2022, revealed his decision to retire from the international as well as domestic cricket.
<><><>**MANIK/NET/0806**